క్లుప్తంగా

పేకాటరాయుళ్ల అరెస్టు



ఎల్కతుర్తి: భీమదేవరపల్లి మండలం ధర్మారం శివారులో గల పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్, స్థానిక పోలీసులు శనివారం సంయుక్తంగా దాడులు చేసి ఎనమిదిమందిని అరెస్టు చేశారు. వారి నుంచి పేకట ముక్కలతో పాటు రూ.30,800 నగదు, 8సెల్‌ఫోన్లు, 6 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు ఎస్సై సాయిబాబు తెలిపారు. ముల్కనూర్‌కు చెందిన రాగిని కుమార్, శంకరయ్య(ఎర్రబెల్లి), రాజు(ఎర్రబెల్లి), గుర్రపు వెంకన్న(ధర్మారం), రెడ్డి సమ్మయ్య(ధర్మారం), పాపు కన్నయ్య(ఎర్రబెల్లి), వెంకటేశ్వర్లు(ధర్మారం), సింగసారపు సురేష్ (ముల్కనూర్)ను అరెస్టు చేసినట్లు వెల్లడించారు.

ప్రతిమకు డాక్టరేట్



దామెర: మండలంలోని ఒగ్లాపూర్ సమీపంలో గల కేర్ ఫార్మసీ కళాశాలలో అధ్యాపకురాలిగా పనిచేస్తున్న తిరుణహరి ప్రతిమకు డాక్టరేట్ వరించింది. రాజస్థాన్‌లోని మేవార్ విశ్వవిద్యాలయంలో ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ విభాగంలో 'డిజైన్ డెవలప్‌మెంట్ అండ్ స్క్రీనింగ్ ఫర్ పాసిబుల్ ఫార్మలాజికల్ ఆక్టివిటీస్ ఆఫ్ నావెల్ నైట్రోజన్ అండ్ ఆక్సిజన్ కంటినింగ్ మెటిరో సైక్లిక్ కాంపౌండ్స్' అనే అశంపై విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ టీ. రామమోహన్‌రెడ్డి పర్యవేక్షణలో పరిశోధన నిర్వహించారు. పరిశోధన గ్రంథాన్ని సమర్పించినందుకుగాను ప్రతిమకు డాక్టరేట్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ సుధీర్ కుమార్, ప్రిన్సిపల్ రఘునందన్, అధ్యాపకులు ఆమెను అభినందించారు.

ఓబీసీ సెల్ చైర్మన్‌గా రమేష్

కమలాపూర్: మండలంలోని ఉప్పల్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొండ రమేష్‌గౌడ్‌ను ఆ పార్టీ ఓబీసీ సెల్ మండల చైర్మన్‌గా నియమిస్తూ రాష్ట్ర చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతంతో పాటు, పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌గౌడ్, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్, హుజూరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి వొడితల ప్రణవ్, కరీంనగర్, వరంగల్ జిల్లాల డీసీసీ అధ్యక్షులు సత్యనారాయణ, నాయిని రాజేందర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

బాధితులకు ఆర్థిక సాయం

కమలాపూర్: మండల కేంద్రానికి చెందిన బూర వెంకటరమణ శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా అతని కుటుంబానికి ప్రముఖ పారిశ్రామికవేత్త, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు స్వర్గం రవి చేయూతనిచ్చారు. బాధిత కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. స్వర్గం రవి పంపించిన రూ.10 వేల నగదును పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడు బైరి దశరథం, బీఆర్ఎస్ పార్టీ నాయకుడు మెండు రమేష్ బాధిత కుటుంబానికి శనివారం అందించారు. చేరాల వెంకటపతి, వెంకట్రాజం, రాజ్‌కుమార్, వావిలాల మురళి, గాజుల సతీష్ ఉన్నారు.

మహాసభకు తరలిరండి

ధర్మసాగర్: ఈ నెల 11వ తేదీన హైదరాబాద్‌లోని పరేడ్‌గ్రౌండ్‌లో నిర్వహించతలపెట్టిన విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మెస్పీ కన్వీనర్ గంగారపు శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మండలంలోని కేశవనగర్, సాయిపేట గ్రామాల్లో శనివారం మహాసభ కరపత్రం విడుదలు చేశారు. అనంతరం మాట్లాడుతూ.. ఆయా గ్రామాల్లోని మాదిగలందరూ కుటుంబ సమేతంగా మహాసభకు తరలిరావాలని కోరారు. ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు బొడ్డు శాంతిసాగర్, నాయకులు గంగారపు మధుకర్, ప్రదీప్, రాజు, రాజేందర్, వెంకటేశం, స్వరూప, పావని, జ్యోతి, స్వప్న, ప్రేమ, మౌనిక, మానస, వినయ్, సతీష్, ప్రశాంత, పవన్, సాయికిరణ్, శ్రీకాంత్, వంశీకృష్ణ, శ్రీరామ్, సందీప్ కుమార్, కొమురయ్య పాల్గొన్నారు.

తల్లితో కలిసి నామినేషన్



పరకాల: ఎన్నికలకు ముందు ఒక మాట తర్వాత మరో మాట నేటి పాలకులకు అలవాటుగా మారింది. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూనే ఎన్నికల్లో గెలిచిన నాయకుడు ప్రజల క్షేమం కోసం కృషిచేయాలన్న అంబేద్కర్ ఆశయసాధన కోసం ఓ కుటుంబం కంకణం కట్టుకుంది. ఈసారి తమ కుటుంబంలో ఒకరు పోటీ చేయాలని నిర్ణయించుకున్నారు. గీసుకొండ మండలం మొగిలిచర్ల గ్రామానికి చెందిన గానిపాక కోర్నెల్ (స్వతంత్ర అభ్యర్థి) పరకాల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తూ శనివారం నామినేషన్ వేశారు. ఆయన భార్య రాజేశ్వరి ప్రతిపాదించగా.. 77 సంవత్సరాల అతని తల్లి కొంరమ్మ, కూతురు శైని బలపర్చారు. కొడుకు నామినేషన్ వేస్తుండగా అతని తల్లి పక్కనే ఉండటం విశేషం.

అక్రమ రవాణాపై అధికారుల నిఘా

- ఎన్నికల నేపథ్యంలో ముందస్తు చర్యలు
- అక్రమ మద్యం, గుడుంబా, నగదు రవాణా నియంత్రణపై దృష్టి

శాయంపేట : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందుస్తు చర్యలకు పూనుకున్నారు. అక్రమ వ్యాపారాలపై నిఘా ఉంచారు. బెల్ట్‌షాపులు, నాటుసారా తయారీ, ఆధారాలు లేకుండా నగదు రవాణా చేసే వారిని పసిగట్టి అదుపులోకి తీసుకుంటున్నారు.

రూ. 97వేల నగదు సీజ్

వాహనాలు తనిఖీ చేస్తుండగా రూ. 97 వేల నగదు పట్టుబడింది. ఈ సంఘటన మండలంలోని పరకాల హనుమకొండ ప్రధాన రహదారి మాందారిపేట స్టేజీ వద్ద శనివారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో శనివారం సాయంత్రం పరకాల రూరల్ సీఐ మల్లేష్, ఎస్సై దేవేందర్ వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో వరంగల్ నుంచి పరకాలకు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న సిద్ధంశెట్టి నితిన్ ద్విచక్ర వాహనాన్ని, బ్యాగును తనిఖీ చేయగా అందులో రూ. 97వేల నగదు లభించినట్లు సీఐ తెలిపారు. ఎన్నికల కోడ్‌కు విరుద్ధంగా ఎలాంటి పత్రాలు లేకుండా నగదు తీసుకెళ్తుండగా సీజ్ చేసి పరకాల ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అప్పగించినట్లు పేర్కొన్నారు.



నగదును ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అప్పగిస్తున్న పోలీసులు



స్వాధీనం చేసుకున్న గుడుంబా, బైక్‌ను చూపిస్తున్న ఎక్సైజ్ పోలీసులు

నాటుసారా స్వాధీనం

అమాయకుల ప్రాణాలను హరిస్తున్న నాటుసారాను తయారీ చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ జగన్నాథరావు అన్నారు. మండలంలోని ప్రగతిసింగారం, కాట్రపల్లి గ్రామాల మధ్య ఎక్సైజ్ పోలీసులు శనివారం తనిఖీ చేస్తుండగా ద్విచక్ర వాహనంపై నాటుసారా తరలిస్తున్న వ్యక్తి తారసపడినట్లు తెలిపారు. ఎక్సైజ్ పోలీసులను చూసిన వ్యక్తి వాహనం వదిలి పారిపోయాడని తెలిపారు. ద్విచక్రవాహనంపై ఉన్న సంచిని పరిశీలించగా అందుబాటులో 15 లీటర్ల నాటుసారాను లభించగా సారాను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు వెల్లడించారు. పారిపోయిన వ్యక్తి కాట్రపల్లితండాకు చెందిన వాంకుడోతు భావుసింగ్‌గా గుర్తించి అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎక్సైజ్ ఎస్సై పద్మ, సిబ్బంది లక్ష్మణాచారి, సమ్మయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మాయల మరాఠీలతో తస్మాత్ జాగ్రత్త

- కాంగ్రెస్ పరకాల అభ్యర్థి ప్రకాష్‌రెడ్డి

దామెర: 'ఉన్నది లేనట్లు, లేనిది ఉన్నట్లు నమ్మబలికే మాయల మరాఠీ కేసీఆర్ మాటలు నమ్మొద్దు. తొమ్మిదేళ్ల అధికారంలో ఉండి ఆయన కుటుబం కుభేరులు అయ్యారు కానీ పేదలకు న్యాయం జరిగిందిలేదు. సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ నాయకుల మాయమాటలకు ఆకర్షితులు కావొద్దు. ఒక్కసారి కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చి చూడండి. ఇచ్చిన వాగ్దానాలను తూచా తప్పకుండా నెరవేరుస్తాం' అని పరకాల కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. మండలంలోని ముస్త్యాలపల్లి, తక్కళ్లపహడ్, ఒగ్లాపూర్, దమ్మన్నపేట్‌లో శనివారం ఆయన గడపగడపకు తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు.. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి కాంట్రాక్టులు, కమీషన్ల మీద ఉన్న ప్రేమ నియోజకవర్గ అభివృద్ధిపై లేదన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బీఆర్ఎస్ నాయకులు జిమ్మిక్కులు చేస్తు మరోసారి ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని అన్నారు. నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మన్నెం ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర నాయకులు గన్నోజు శ్రీనివాసచారి, దొమ్మాటి సాంబయ్య, మండల నాయకులు పోలెపాక శ్రీనివాస్, గుటిపాటి శ్రీధర్‌రెడ్డి, సదిరం పోశయ్య, భిక్షపతి, రాజకొమురు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న ప్రకాశ్‌రెడ్డి

బీఆర్ఎస్ ఎంపీటీసీ కాంగ్రెస్‌లో చేరిక

మండలంలోని ఒగ్లాపూర్‌కు చెందిన బీఆర్ఎస్ ఎంపీటీసీ దుబాసి శ్రీలతరాధాకృష్ణ శనివారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ప్రకాష్‌రెడ్డి పార్టీ కండువాకప్పి ఆహ్వానించారు. పార్టీ గెలుపునకు కృషి చేయాలని ఆయన సూచించారు.

బీఆర్ఎస్‌ను ఓడించి గద్దెదించాలి

ఎల్కతుర్తి: విద్యారంగాన్ని విస్మరించిన సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీని అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించి గద్దెదించాలని ఏఐఎస్ఎఫ్(అఖిల భారత విద్యార్థి సమాఖ్య) జిల్లా అధ్యక్షుడు ప్రణీత్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. 12వందల మంది అమరుల త్యాగాల పునాదులపై ఏర్పడ్డ ప్రత్యేక రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబం మాత్రమే బాగుపడిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యా సంస్థల్లో మౌళిక సదుపాయాలు లేక విద్యార్థులు కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్ షిప్‌లు ఇవ్వకుండా విద్యారంగాన్ని నిర్వీర్యం చేసిందన్నారు. కేసీఆర్ సర్కార్ నిరుద్యోగులను నమ్మించి మోసం చేసిందని ఆరోపించారు. ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్లు దుర్వినియోగం చేసిందన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం దేశ సంపదను అదానికి అప్పజెప్పి దేశాన్ని కాజేస్తుందని విమర్శించారు. బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలను ఓడించి గద్దె దించాలన్నారు. మండల అధ్యక్షుడు పూర్ణగౌడ్, రాజాగౌడ్, సురేష్, సాయిప్రభాస్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రణీత్‌గౌడ్

కులరాజకీయాలు సహించం



సమావేశానికి హాజరైన మున్నూరుకాపులు

దామెర: కులరాజకీయాలు చేస్తే సహించేదిలేదని మున్నూరుకాపు సంఘం మండల అధ్యక్షుడు మెంతుల రాజు హెచ్చరించారు. మండలంలోని పసరగొండలో ముదిరాజ్ సంఘం సభ్యులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీజేపీ అభ్యర్థి కాళీప్రసాదరావు కులరాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. మున్నూరుకాపులందరూ చల్లా ధర్మారెడ్డి వెంటే ఉన్నామని స్పష్టం చేశారు. తమ రాజకీయ స్వార్థం కోసం కులాలను వాడుకోవద్దన్నారు. సర్పంచ్ మేడిపల్లి సాంబయ్య, కుల సంఘ నాయకులు ఉప్పుల సత్యం, మాదాసి వెంకటేశ్వర్లు, కాశెట్టి సదానందం, గుండా చంద్రమోహన్, తోట బాబు, గుండా రవి, మహేష్ పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



పున్నేలులో వైద్య శిబిరం నిర్వహిస్తున్న రెడ్ క్రాస్ సొసైటీ డాక్టర్లు

ఐనవోలు: మండలంలోని పున్నేలులో వృద్ధులకు ఉచిత సంచార వాహన వైద్య సేవల ఆరోగ్య శిబిరాన్ని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ మొబైల్ మెడికేర్ యూనిట్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ డిసెబిలిటీస్, సీనియర్ సిటిజన్స్, భారత ప్రభుత్వ సహకారంతో వయో వృద్ధులకు ఇంటివద్దనే సేవలు అందిచనున్నట్లు వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ తెలిపారు. ప్రతినెల గ్రామంలో క్యాంపు ఏర్పాటు చేసి వృద్ధులకు బీపీ, షుగర్, రక్త పరీక్షలు ఉచితంగా నిర్వహించి నెలకు సరిపడా మందులు అందిస్తామన్నారు. మండలంలోని వృద్ధులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు జి కిషన్ రావు, మదన్‌మోహన్‌రావు, రెడ్‌క్రాస్ సిబ్బంది శివ కుమార్, గంగాధర్, పవన్, రమేష్, పోశాలు గ్రామస్తులు, వృద్ధులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను విమర్శించే హక్కు పొన్నంకు లేదు



మాట్లాడుతున్న జెడ్పీటీసీ రవీందర్

ఎల్కతుర్తి: ప్రజా సంక్షేమం కోసం పనిచేసే బీఆర్ఎస్ పార్టీని విమర్శించే హక్కు కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌కు లేదని జెడ్పీటీసీ వంగ రవీందర్ అన్నారు. శనివారం భీమదేవరపల్లి మండలం ముల్కనూర్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కరీంనగర్‌లో రెండుసార్లు పోటీ చేసి ఓడిపోయి హుస్నాబాద్‌కు వలస వచ్చిన పొన్నం ప్రభాకర్ బీఆర్ఎస్, స్థానిక ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్‌పై ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పొన్నం ప్రభాకర్ ప్యారాషుట్ లీడర్ అని, రాజశేఖర్‌రెడ్డి దయతో ఎంపీగా గెలిచారని అన్నారు. కరీంనగర్ ఎంపీగా గెలిచి చేసిన అభివృద్ధి ఎంటో ప్రజలకు చూపాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ, ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌పై అసత్య ఆరోపణలు చేస్తే సహించేదిలేదన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ మేకల స్వప్న, మండల అధ్యక్షుడు మారుపాటి మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ సంగ సంపత్, సర్పంచ్ మాడుగుల కొమురయ్య పాల్గొన్నారు.

ఘనంగా వైజ్ఞానిక ప్రదర్శన

ధర్మసాగర్: మండలంలోని పెద్ద పెండ్యాల ఢిల్లీపబ్లిక్ స్కూల్‌లో వైజ్ఞానిక ప్రదర్శన శనివారం ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల చైర్మన్ రవికిరణ్‌రెడ్డి తెలిపారు. పాఠశాల వైస్ ప్రెసిడెంట్ రాకేష్‌రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించగా 3వ తరగతి నుంచి 10 తరగతి విద్యార్థిని విద్యార్థులు 500పైగా ఎగ్జిబిట్స్‌ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా రవికిరణ్‌రెడ్డి మాట్లాడుతూ.. దేశ భవిష్యత్తు సైన్స్, టెక్నాలజీపైనే ఆధారపడి ఉందన్నారు. ఎగ్జిబిట్లను తయారు చేసిన విద్యార్థులను అభినందించారు. పాఠశాల ప్రిన్సిపాల్ మంజుమోల్‌శివ శంకర్, వైస్ ప్రిన్సిపాల్ కిరణ్మయి, సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఎగ్జిబిట్లను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల్లో చేరికలు



బీఆర్ఎస్‌లో చేరుతున్న నాయకులు



కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న నాయకుల

శాయంపేట : మండలంలోని మైలారం గ్రామానికి చెందిన రెడ్డి, యాదవ సంఘానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు శనివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ చేరారు. వారికి రమణారెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. మాజీ వైస్ ఎంపీపీ నారాయణరెడ్డి, సర్పంచ్ ప్రసాద్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, తిరుపతిరెడ్డి, రాజిరెడ్డి, సదయ్య, సాంబరెడ్డి, కిరణ్, సమ్మయ్య, నరహింహరెడ్డి, తిరుపతి, వెంకటకృష్ణ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు

మండలంలోని ప్రగతిసింగారం, గోవిందాపూర్, గొల్లపల్లి, నూర్జహాన్‌పల్లి గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు శనివారం టీపీసీసీ సభ్యుడు భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కురాకుల రాజు, బాబు శ్రీనివాస్, లాడే మనోహర్‌రావు, రాజేందర్, వీరన్న, రామచంద్రు, అప్పారావు, అంకుష్, రమేష్, పవన్, శ్యామ్, సాయిలు, లక్ష్మణ్‌లతో పాటు 20మంది కాంగ్రెస్‌లో చేరగా సత్యనారాయణరావు కండువా కప్పి ఆహ్వానించారు. మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ చక్రపాణి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రవి, రవీందర్, కృష్ణమూర్తి, డీటీరెడ్డి, శంకర్, సతీష్, కట్టయ్య, రమేష్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం



ప్రచారం చేస్తున్న నాయకులు

శాయంపేట : మండలంలోని ప్రగతిసింగారంలో ఎంపీపీ తిరుపతిరెడ్డి, సర్పంచ్ సుమలతరమణారెడ్డి బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ గండ్ర వెంకటరమణారెడ్డికి ఓటు వేయాలని కోరారు. పీఏసీఎస్ డైరెక్టర్ జయపాల్ రెడ్డి, నాయకులు దూలం నాగరాజు, వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఒక్క అవకాశం ఇవ్వండి



ధర్మసాగర్: యువతను, నిరుద్యోగులుగా మార్చిన నాయకులకు తగిత గుణపాఠం చెప్పేందుకు తనతోపాటు కలిసి రావాలని స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లెపాక రాజేష్ పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండలంలోని కరుణాపురంలో ప్రచారం నిర్వహించారు.

22వ వార్డులో బీఆర్ఎస్ ప్రచారం



పరకాల: ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మూడోసారి గెలిస్తేనే పరకాల ప్రజలు కోరుకున్న అభివృద్ధి సాధ్యమవుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనిత అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డికి ఓటు వేయాలని కోరుతూ మున్సిపాలిటీ పరిధిలోని 22 వార్డులో శనివారం ప్రచారం నిర్వహించారు.

బీఆర్ఎస్, బీజేపీలకు ఓటుతో బుద్ధి చెప్పాలి

ఐనవోలు: ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముతున్న బీజేపీని, ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్న బీఆర్ఎస్ పార్టీలను ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పి ఓడించాలని సీపీఎం మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య పిలుపునిచ్చారు. మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో శనివారం గ్రామ కమిటీ సమావేశం దీకొండ ఉప్పలయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా లింగయ్య హాజరై మాట్లాడారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దళిత క్రిస్టియన్లపైన అత్యాచారాలు, దౌర్జన్యాలు పెరుగుతున్నాయన్నారు. బీఆర్ఎస్ పార్టీ పేదలను పట్టించుకోకుండా వారి అనుచరులకే దళితబంధు, గృహలక్ష్మి పథకాలను అమలు చేసిందన్నారు. ఐనవోలు మండలం ఏర్పడి ఎనిమిది సంవత్సరాలైనా ఇప్పటి వరకూ మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. చాలామంది రైతులకు రుణమాఫీ కాలేదని, సీఎం కేసీఆర్ హామీలకే పరిమితమయ్యారని ఆరోపించారు. కార్యదర్శి కె నారాయణరెడ్డి, మోహన్‌రావు, యాకయ్య, సర్సయ్య, కవిత, మణెమ్మ, సలీంరాజ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాదబోయిన లింగయ్య

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే ధర్మారెడ్డి

ఆత్మకూరు: దామెర మండలం ఊరుగొండకు చెందిన కాంగ్రెస్ నాయకులు నానబోయిన శ్రీనివాస్, కడిదల కట్టయ్య బీఆర్ఎస్‌లో చేరారు. హనుమకొండలోని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నివాసగృహంలో శనివారం రాత్రి బీఆర్ఎస్‌లో చేరగా వారికి ధర్మారెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. వైస్ఎంపీపీ జాకీర్‌అలీ, గ్రామ అధ్యక్షుడు సునీల్‌రెడ్డి, సతీష్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నడికూడ: మండలంలోని నర్సక్కపల్లి గ్రామానికి చెందిన తాళ్లపల్లి రవిగౌడ్ శుక్రవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని తెలంగాణ రైతురుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు పరామర్శించారు. రవిగౌడ్ అంతిమయాత్రలో పాల్గొన్నారు. మాదారం పీఏసీఎస్ చైర్మన్ లింగమూర్తి, సర్పంచ్ సాంబశివ రెడ్డి, ఉపసర్పంచ్ ధర్మారావు పాల్గొన్నారు.



అంతిమయాత్రలో పాల్గొన్న నాగుర్ల